


బసంత్ పిక్చర్స్ వారి

శ్రీకృష్ణలీల

పూర్తి రంగుల చిత్రం

రచన: ఆరుద్ర సంగీతం: బి. గోపాలం కూర్పు: బాలు నిర్వహణ: ఎస్. సుబ్రహ్మణ్యం

నిర్మాత - దర్శకుడు: **హోమీ వాడియా**

పూర్ణా రిలీజు

శ్రీ కృష్ణ లీల

చెల్లెలయిన దేవకీ దేవిని భర్త వసుదేవునితో బాటు అత్త వారింటికి సాగనంపుతున్న కంసరాజుని, దేవకి ఎనిమిదవ కొడుకు కంసుని మృత్యువు అవుతాడని ఆకాశవాణి హెచ్చరించింది. భార్యా భర్తల్ని కారాగారములో ఉంచి, తన ప్రాణరక్షణకి ఏర్పాట్లు చేసుకొన్నాడు కంసుడు. వారి మొదటి కొడుకుని దయదలచి వదిలిపెట్ట దలిచినా, నారదుడు ఎనిమిదవ కొడుకు, ముందు వెను కగా, ఎప్పుడైనా పుట్టవచ్చునని హెచ్చరించాడు. దానిని అనుస రించి, కంసుడు దేవకి ఏడుగురు కొడుకులను వరుసగా చంపాడు. ఎనిమిదవ కొడుకును, ఆకాశవాణి, అనతి యిచ్చిన ప్రకారము, గోకులంలోని నందుని భార్య యశోద, పుత్రికతో మారకం చేసేడు వసుదేవుడు. దైవాంశతో పుట్టిన ఆ బాలుడికి, యమునానది రెండు పాయలుగా చీలి దారి యిచ్చింది. ఆ బాలుడే కృష్ణుడు. యశోదకు కూతురుగా పుట్టిన యోగమాయ, తనను చంప చూచిన కంసునికి, కృష్ణుని ఉనికిని తెలియజేస్తూ, హెచ్చరిక చేసింది. కంసుని ఆజ్ఞ ప్రకారము, గోకులంలోని పురిటి బిడ్డలందరిని రాక్షసులు, చంప సాగారు. తనను చంపడానికి వచ్చిన రాక్షసుడ్ని, అత్యాశ్చర్య కరముగా చంపి, తల్లి, తండ్రులను ఆనందపఱచేడు బాలకృష్ణుడు.

ఎన్నోరకముల చిలిపి చేష్టలు చేస్తూ పెరిగి పెద్దవాడై కృష్ణుడు, ఒక రోజు, రాధను కలుసుకొని, ఆమె ప్రేమను చూర

గొన్నాడు. తనను చంపడానికి వచ్చిన కొంతమంది రాక్షసులను చంపి గోకులంలో అందరికి అభిమాన పాత్రుడయ్యాడు. రాధ భర్త అనయదాసు కంసుని రాజ్యాంగాన్ని బలపరుస్తూ, గోకుల వాసుల్ని కంసుని అధికారము క్రిందికి, తెద్దామని ప్రయత్నించి విఫలుడయ్యాడు.

దీనికి ప్రతీకారంగా, యింకొంతమంది రాక్షసులను పంపి, మళ్ళీ అవమానితుడయ్యాడు కంసుడు. కృష్ణుడు, తమని రాధతో సమానంగా, గౌరవించడంలేదని, మొరపెట్టుకొన్న గోపికలను ఊరడించడానికి, శరత్ పూర్ణిమనాడు రాసక్రీడలు జరిపి, వారిని ఆనందపరిచాడు.

ధనుర్యాగానికి రమ్మని పిలుపుతోపాటు, వచ్చిన అక్రూరుణ్ణి తోడిచ్చి, నందుడు–గోకులవాసులు, కృష్ణుడ్ని కన్నీళ్ళతో మధురకు సాగనంపారు, ముష్టికుడనే ఆస్థాన మల్లుడ్ని సునాయాసముగా చంపి, కంసుడితో మాయాయుద్ధముచేసి, అతడ్ని వధించాడు. కృష్ణుడు. తల్లి, తండ్రులకు ఆనందంకలిగిస్తూ, తన ప్రవర్తనను మార్చుకొన్న అనయదాసుని, క్షమించాడు కృష్ణుడు.

కృష్ణుడి లీలలు చెప్పుకుందుకు ఎన్నో ఉన్నాయిగాని, రాధాకృష్ణుల అమరప్రేమ మాత్రం, మన మనస్సుల్లోనూ, పురాణల్లోనూ కూడ మధూరాతి మధురముగా నిలిచిపోయే, మధురగాథ.

పాటలు

పాట 1

రచన : ఆరుద్ర   పాడినవారు : ఘంటసాల - కోరస్

సత్యం శివం సుందరం
అనుపం అమర కృష్ణలీల
మనోహర మధుర కృష్ణలీల
మహత్తర శ్రీ కృష్ణలీల ।

మధురా నగరిని జనియించె
గోకుల మంతయు అలరించె
గోపబాలురతో కూడియాడుచు
పాపనాశనము గావించె

ఓ నిర్వికార పూర్ణావతారమై చెలగు కృష్ణలీల
మనోహర మధుర కృష్ణలీల శ్రీకృష్ణలీల

మితిమించెను కంసుని ఘోరములు
ప్రజచేసెను హాహాకారములు
మోహనుడా మొరలాలకించి తొల
గించెను అవనీ భారములు

ఓ కంస వంశ విధ్వంసనకై
ప్రభవించె కృష్ణలీల - శ్రీకృష్ణలీల
ఓ అమరకావ్యమై ముక్తినిచ్చు సంపూర్ణ కృష్ణలీల

పాట 2

రచన : ఆరుద్ర పాడినవారు : ఘంటసాల

సతియశోద పురిటిశయ్యపై నిదురించ
ఏగుదెంచె విష్ణు యోగమాయ
జనులు కానకుండ జనియించెనాదేవి
నందగోకులాన నాతియగుచు.
అమలశ్రావణ బహుళాష్టమి తిధియందు
శుభ్రలగ్నమందు శుభదినాన
అవనిబ్రోచ విష్ణువవతార మొందెను
కేవలాద్భుతమ్ము కృష్ణలీల.
కుంభవృష్టి నిలిచె కుంభిని నిదురించె
అంధకార నిబిడమాయె జగతి
శిరమునందు నూత్న శిశువును దాలిచి
ఓగెను జలముల వసుదేవుడంత
ఒకతె గర్భమందు నుదయించె శ్రీహరి
వేరుతల్లి చెంత చేరదలిచె
దేవునానతి వసుదేవుడీరీతిగా
నడికిరేయి నదిని నడువసాగె.
ఏగుదెంచె యమున ఎదనిండుభక్తితో
చరణ యుగళిచెంత శిరసునొంచె
దారి యొసగెనంత తారెండు పాయలై
కేవలాద్భుతమ్ము కృష్ణలీల.

పాట 4

రచన : ఆరుద్ర పాడినవారు : జానకి

పవళించు బాలా ఆనందలోల॥
పాడేనురాతల్లి మహామంచిజోల
ఊపేనురాఎద మురిపాలడోల
నిదురింపరా బాలనందగోపాల

నాతనువు పులకించు వదనాన్ని చూచి
జాబిల్లి అందాల గారాలకూచి
మమతాఫలాలే పండేటివేళ
పవళించు బాలా ఆనందలోల॥

నిదురించె మధువనము నిదురించె యమున
నీలాల గగనాన నెలరాజుకూడ
ఊగాలికలల ఉయ్యాల జంపాల
పవళించు బాలా ఆనందలోల.

పాట 5

రచన : ఆరుద్ర పాడినవారు : ఘంటసాల

కలయొ వైష్ణవ మాయయో! కానిపించె
బాల కృష్ణుని నోటిలో బ్రహ్మ మొదలు
విష్ణు శంకర మూర్తులు విశ్వమంత
కేవలాద్భుతలీల శ్రీకృష్ణలీల ।

పాట 6 పాడినవారు : వసంత

విఘ్నేశ్వరాయ వరదాయ
సురప్రియాయ లంబోదరాయ
సకలాయ జగద్ధితాయ
నాగాంకితాయ సురయజ్ఞ విభూషితాయ
గౌరీసుతాయ గణనాధ నమోనమస్తే!

పాట 7

రచన : ఆరుద్ర పాడినవారు : ఎల్.ఆర్. ఈశ్వరి
కోరస్

అందరు: అల్లరి కృష్ణుడు నల్లన
అందరి కన్నులు చల్లన

రాధ : ఆడిపాడీ విందులు చేయుము
హే మురళీ శుభ మోహన!

రాధ : మనసేదోచే ఎదలేమురిసే
ఒడలే ఊగే నెమలి

అందరు: ఒడలే ఊగే నెమలి

పెదసూరి: మురళీ మ్రోగె రాధాడూగె
పలుకును మువ్వల రవళి

రాధ : ఓ అందరు కలసి అల్లన మెల్లన
సాగే రథాలు చక్కన

పెదసూరి: పెట్టని కోట నచ్చిన తోట
నవ్వే వెన్నెల తేట

కుర్రాడు: వెన్నెలదొంగా వన్నెలదొంగా
ఆటలు బలు సయ్యాట

పెదసూరి: కూరిమితీర ముచ్చటతీర
గుండెలు నేడు వెచ్చన

రాధ : ఆ గోకులరాజా అనుపమతేజా
పూచిన ప్రేమ నికుంజ

అందరు: పూచిన ప్రేమ నికుంజ

రాధ : కోరినవాడా వీడని రేడా
చేసెద నే పదపూజ
హాయిగ తీయగ గోకులమంతా
నీ చేష్టలతో పచ్చన.

పాట 8

రచన : ఆరుద్ర పాడినవారు : ఎల్ ఆర్. ఈశ్వరి

కృష్ణయ్యా రావేరా!
బాల నందకిశోరా కృష్ణయ్యా!
మనసు నిన్నే కోరా! చూపుమురా నామీదకరుణ
కలిగె విరహమురా!

నీవె ఈ రాధ కోరిన దీవన
తెలియచేశాను మదిలోతోచిన భావన
మనలేను కదరారా గోకుల జీవన
ఇపుడు రారా కృష్ణయ్యా! చేరరారా కృష్ణయ్యా!

తొలి వసంత రాత్రి చెలిమి
మధువనమై పూచిన రేయి
బాహువులో బాహువుచేర్చి
మనమమతలు పండిన హాయి

ఆనాటి కూరిమి చాలా కమ్మన
తెలియ చేశాను మదిలో తోచిన భావన
నేమనలేను నేడు ఇలాగ నిన్నునుంత విడనాడి
నీకంటి వెలుగు ఎడబాసిన యీ శరశ్చంద్రుడే వేడి

నేటి శరశ్చంద్రుడే వేడి
మనసు చేయును వినర విజ్ఞాపన
తెలియ చేశాను మదిలో తోచిన భావన
ఇపుడురా – ఇపుడురా!

పాట 9

రచన : ఆత్రేయ పాడినవారు : జానకి

సాకీ॥ అదె ఎరుపై తూరుపుదిశ భాస్కరుడుదయించె
కలరుతాలు పలికేనిదే లెమ్మగోపాల

10

నవప్రభాత రేఖ అదిగో
నవప్రభాత రేఖ

మేలుకొని జగమేలేచె
చంచల పవనాలేసాగె
గోవులమందా లేచింది
గోపవధూతలి లేచింది
మేలుకొన్నది నవజీవనమే లేరా నాతండ్రీ।

॥నవప్రభాత రేఖ॥

వేకువనే సింగారులిదే
ఘల్లు ఘల్లుమనె పాదాలే
చరచర బిరబిర నడకలతో
చకచక సాగిరి కడవలతో
కురిసెను నేడే రవి కిరణాలే అమృత వర్షాలె

॥నవప్రభాత రేఖ॥

పాట 10

రచన : ఆరుద్ర　　　పాడినవారు : ఎల్.ఆర్. ఈశ్వరి
కోరస్

యశోద: నారీ జగతి గోధనఖ్యాతి గ్రామసంపద కదయ్యా
ఓ మమతలచే పాలించెను అన్నీ నేడు చిలిపి కృష్ణయ్యా!

ఒకడు ; నేడేపండగ రోజంటకదా!
కమ్మనిదీ ఆటసుమా
వింతలతో ఆడించరా
ఓ నీవుగోకులమే లాలింపరా–విలాసకృష్ణ
గోకులమే లాలింపరా

కోరస్ : నేడే పండగ రోజంటకదా।
కమ్మనిదీ ఆటసుమా
వింతలతో ఆడించరా
ఓ నీవు గోకులమే లాలింపరా విలాస కృష్ణ
గోకులమే లాలింపరా

ఒకడు : నీపాటే మంత్రించె కృష్ణయ్యా
ఆడే ఆబాల గోపాలమయ్యా

రాధ : నీపాటే మంత్రించె కృష్ణయ్యా
ఆడే ఆబాల గోపాలమయ్యా

ఒకడు : నీవు వేణువునుకోరి మ్రోగించ
నిండుమురిపాలె ప్రతిధ్వనించె

ఒకడు : మురళి నాదాలతో మువ్వలేచేరెను నాట్యమాడేనురా
ముగ్ధనాట్యమ్మె ముచ్చట గొలిపె।

కోరస్ : నేడే పండగ రోజంటకదా।
కమ్మనిదీ ఆటసుమా
వింతలతో ఆడించరా

ఓ నీవు గోకులమే లాలింపరా-విలాసకృష్ణ
గోకులమే లాలింపరా।

కృష్ణ : చెంత చేరరావె చకోరీ
ఏల జాలమ్మ కులకవె కోరి।

రాధ : నవ్యమోహన ఈవెన్నగొనుమా
మాగోపాల వన్నెల గొనుమా

కృష్ణ : ఎంతమధురమ్మిది ఎంత మృదులమ్మిది
పరువాల విందు కావించుమా

రాధ : నేడే పండగ రోజంటకదా।

కోరస్ : నేడే పండగ రోజంటకదా।
కమ్మనిదీ ఆటసుమా
వింతలతో ఆడించరా
ఓ నీవుగోకులమే లాలింపరా - విలాసకృష
గోకులమే లాలింపరా।

పాట 11

రచన : ఆరుద్ర పాడినవారు : ఘంటసాల

పనులన్నియు వీడుచు చనునొకతె
పతిసేవను మరచెను సతియొకతె
మురళీ నాదము వినిన వెంటనే
భోజనమే విడిచి చనునొకతె

మాతృప్రేమను మరచిచనె
మైమరపున సర్వము విడిచినవె
పెట్టెను కాటుక చెక్కిలిపై
పెదిమలకావి రెప్పలపై

కర్ణాభరణములు కరమందు
కాలిమువ్వలే గళమందు
చెదిరిన చిత్తపు మదనావస్థల
ఒక ప్రేమోన్మత్త కదిలినది

వచ్చిరి అందరు గోపికలు
తెచ్చిరి వలపుల కానుకలు
ముచ్చటగా మొదలాయెను
మోహన రాసక్రీడల కేళికలు

ఓ వలపుల నిర్మల పాశముతో
చెలుని మనసున బంధించ
చెలులందరి యందున తోచెనిదే
శ్రీ కృష్ణుని ప్రేయసి రాధికయే

దూరమాయె మోహం। అంతట
చేరువాయె విజ్ఞానం
నీవూ నేనను భేధముసమసి
లీనమయిరి ఘనశ్యామునితో
పరబ్రహ్మ పరమాత్మనిజ

భక్త జనుల చిరదీపం
ప్రణయ భక్తి ప్రవచించుటకై
ప్రభవించిన ప్రేమస్వరూపం

పాట 12

రచన : ఆరుద్ర పాడినవారు : ఘంటసాల

గోకులాన్ని వదలి గోపాలుడేగంగ
అడ్డగించిరి దారినాప జనులు
కంటినీరమ్ముతో గద్గద స్వరముతో
వీడిపోకు మనుచు వేడుకొనిరి
స్వామిపాదమ్ముల ప్రేమతో తలవాల్చి
విలపించసాగెను లలనయొకతె
రథచక్రమ్మునుపట్టి రయమున పయనమ్ము
నాపంగ తలపోసె గోపికొకతె
ఎనలేనిదుఃఖాన చిననాటి నేస్తాలు
ఎలుగెత్తి రోదించి రేకరీతి
ఇన్నినాళ్ళ చెలిమి నీనాటితో పూర్తి
కావించి పోదువా కరుణలేక
వెన్నమీగడ పాలు వేడ్కతో మాతోడ
పవహారగింతురో యింకమీద
కన్నీరుమున్నీరు కార్చిచ్చు ఎడబాటు
దయయుంచి ఆగుమా కరుణకృప

అనుచు సర్పాలు శోకించ నరసినవ్వె
చిన్నికృష్ణు డజ్ఞానమ్ము మైపోవ
తెరువునిచ్చిరి సాగెనా అరదమంత
కేవలాద్భుతలీల శ్రీకృష్ణలీల

పాట 13

శ్లోకం పాడినవారు : ఘంటసాల

సర్వధర్మాన్ పరిత్యజ్య
మామేకం శరణం వ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో
మోక్షయిష్యామి మాశుచః

పాట 14

రచన : ఆరుద్ర పాడినవారు : ఘంటసాల – కోరస్

ధేనువు మురిసెను వేణువు మ్రోగెను
ప్రాణులబ్రోచెను మాధవుడు
తానేస్వామిగ మేనువొకటిగ
లీనమయ్యెను రాధికయే
శ్రీరాధాకృష్ణ – శ్రీరాధాకృష్ణుల
రమ్యప్రేమయే అమరకృష్ణలీల.

తారాగణం

మాస్టర్ సచిన్, కుమారి హీనా, జయశ్రీ గడ్కర్, సప్నా, మనోహర్ దేశాయి, రత్నమాల, తబస్సుమ్, మాస్టర్ బాబీ, మాస్టర్ రతన్ మొదలగువారు.

ఫొటోగ్రఫీ	అనంత వాడ్దేకర్
సౌండ్	ఇ. ఐ. జీవా
ఆర్ట్	హీరాభాయ్‌పటేల్
నృత్యాలు	సూర్యకుమార్, కిరణ్ కుమార్
ఎడిటింగు	బాలు
మేకప్	ఎస్. బి. కరేకర్
నేపథ్యం	ఘంటసాల, జానకి, ఎల్.ఆర్. ఈశ్వరి వసంత

మాటలు, పాటలు

ఆరుద్ర

సంగీతం

బి. గోపాలం

దర్శకత్వం

హోమీవాడియా

—పూర్ణా రిలీజ్